**నారంజన్ సింగ్ నథావన్**

**వర్సెస్**

**ది స్టేట్ ఆఫ్ పంజాబ్**

**(మరియు 13 ఇతర పిటిషన్లు)**

1952

జనవరి, 25.

**[పతంజలి శాస్త్రి, సి.జె., మెహర్ చంద్ మహాజన్, ముఖర్జీయా, దాస్ మరియు చంద్రశేఖర్ అయ్యర్, న్యాయమూర్తులు]**

ప్రివెంటివ్ డిటెన్షన్ , – డిటెన్షన్ ఉత్తర్వు చట్ట విరుద్ధమని సవాలు చేయబడింది. గత ఉత్తర్వును అధిగమించి తాజా ఉత్తర్వు–చెల్లుబాటు–అపనమ్మకం పై ప్రశ్న హెబియస్ కార్పస్ న్యాయచర్యలు – తిరిగి వచ్చిన తేదీకి నిర్బంధముయొక్క చట్టబద్ధతను నిర్ణయించాలి.

కేవలం లాంఛనప్రాయ కారణాలపై లోపపూరితమని సవాలు చేయబడిన గత నిర్బంధ ఉత్తర్వును, అపనమ్మకం లేనప్పుడు నిర్బంధించు అధికారులు అధిగమించవచ్చును మరియు లోపాలు లేని చట్ట ప్రకారం అపేక్షితం (రిక్వైర్మెంట్) అనుసరించబడితే , వీలైనంతవరకు ఒక తాజా ఉత్తర్వును జారీ చేయవచ్చును. అపనమ్మకమనే ప్రశ్న లేవనెత్తబడినట్లయితే , ప్రతీ కేసుయొక్క పరిస్థితులనుబట్టి నిర్ణయించబడాలి.

హెబియస్ కార్పస్ ప్రత్యక్ష నిర్బంధంలో వున్న వ్యక్తిని కోర్టుఎదుట హాజరు పరచుట న్యాయ చర్యలలో నిర్బంధముయొక్క చట్టబద్ధమైనది లేకకాదు అనేది తిరిగివచ్చిన సమయమేగాని , న్యాయచర్యలు చేపట్టిన తేదీకి సంబంధించి కాదని కోర్టు గుర్తించాల్సియుంటుంది.

**బసంత చంద్రఘోష్ వర్సెస్ కింగ్ ఎంపరర్ (1945) ఎఫ్.సి.ఆర్.81)** అనుసరించారు. **నారంజన్ సింగ్ వర్సెస్ ది స్టేట్ ఆఫ్ పంజాబ్ (నివేదించబడలేదు)** వివరించారు. **మఖన్ సింగ్ తార్ సిక్కా వర్సెస్ ది స్టేట్ ఆఫ్ పంజాబ్ (1952) ఎస్.సి.ఆర్.368) సూచించబడింది**

క్రిమినల్ అధికార పరిధి: రాజ్యాంగం ఆర్టికల్ 32 క్రింద హేబియస్ కార్పస్ స్వభావంగల రిట్ జారీకొరకు దరఖాస్తులు (నెం. లు 513 , 566, 568, 570, 591, 595, 596, 601, 617, 623, 625, 631 మరియు 632/1951)

తీర్పులో వాస్తవాలు పేర్కొనబడ్డవి:

పిటిషన్ నెం.లు 513 , 566, 568, 570 , 595 , 596 , 609 , 616 , 617 , 623 , 625 మరియు 631 లలో పిటిషనర్ల తరపున రఘువీర్ సింగ్, అమికస్ క్యూరీ (కోర్టు సహాయకుడు)

పిటిషన్ నెం.591 లో పిటిషనర్ తరపున , ఎ.ఎస్.ఆర్.చారి (అమికస్ క్యూరీ) పిటిషన్ నెం.632 లో పిటిషనర్ తరపున శివ్ చరణ్ సింగ్ , అమికస్ క్యూరీ ఎస్.ఎం.సిక్రీ , అడ్వకేట్ జనరల్ పంజాబ్ రాష్ట్రము (ఆయనతో జింద్రాలాల్) పంజాబ్ రాష్ట్రం తరపున 25 , జనవరి , 1952 కోర్టుయొక్క తీర్పును చెప్పినది.

పతంజలి శాస్త్రి , సి.జె. — అంబాలా కేంద్ర కర్మాగారం , సూపరింటెండెంట్ ద్వారా , నిర్బంధమునుండి పిటిషనరు విడుదల కొరకు , రాజ్యాంగము ఆర్టికల్ 32 కింగ్ హెబియస్ కార్పస్ రిట్ జారీకొరకు వేసిన ఒక పిటిషను.

5, జులై, 1950 న , 1950 ప్రివెంటివ్ డిటెన్షన్ ఏక్టు (నివారణ నిర్బంధ చట్టం) లోని సెక్షన్ 3 ప్రకారం తనకున్న అధికార వినియోగంలో అమృత్సర్ జిల్లా మెజిస్ట్రేటు ఉత్తర్వుకింద పిటిషనర్ను అరెస్టు చేసి నిర్బంధించారు , మరియు 10 , జులై 1950 న , చట్టంలోని సెక్షన్ 7 కింద అపేక్షించబడినట్లు, అతని నిర్బంధానికి కారణాలు తెలియజేయబడినవి. 21 , ఫిబ్రవరి, 1951 నుండి అమలులోకి వచ్చిన, 1951, ప్రివెంటివ్ డిటెన్షన్ (సవరించబడిన) చట్టం , సవరించబడినట్లుగా, 17, మే, 1951 తేదీగల, తాజా ఉత్తర్వు నెం.7853, ఏ.డి.ఎస్.బి.

ఈ క్రింది నిబంధనలలో జారీ చేయబడింది:-

“అమృత్సర్ జిల్లా , పి.ఎస్.రామదాస్ , చక్ సికందర్ గ్రామానికి చెందిన నరంజన్ సింగ్ నాధవన్, తండ్రి: లేహ్నాసింగ్ అనే వ్యక్తికి సంబంధించి , రాష్ట్ర భద్రతకు విఘాతం కల్గించకుండా అతనిని నిరోధించే విషయంలో , ఈ క్రింది ఉత్తర్వు ఇవ్వడం అవసరమని పంజాబ్ గవర్నర్ సంతృప్తి చెందారు:

ప్రస్తుతం అందువలన , 1951 , ప్రివెంటివ్ డిటెన్షన్ (సవరణ) చట్టం , 1951 ద్వారా సవరించబడిన, 1950, ప్రివెంటివ్ డిటెన్షన్ ఏక్టులోని సెక్షన్ 3 మరియు సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్(1) ద్వారా అందించబడిన అధికార వినియోగంలో , సదరు నారంజన్ సింగ్ నధావన్ , పంజాబ్, విజన్స్, ఇన్స్పెక్టర్ జనరల్ అదుపుకు బద్దులైవుంటారని , మరియు 1950 , పంజాబ్ డిటెన్యూ నిబంధనలలో వున్నట్లుగా, లేదా జనరల్ ఉత్తర్వు నిర్దేశించినట్లుగా క్రమశిక్షణ ఉల్లంఘనకు శిక్షగా , క్రమ శిక్షణ

అమలు షరతులకు లోబడి , 31 మార్చి , 1952 వరకు ఏదేని రాష్ట్ర జైలులో నిర్బంధించబడాలని , ఇందుమూలంగా పంజాబ్ గవర్నర్, ఆదేశించారు.

పిటిషనరుకు ఈ ఉత్తర్వు 23 , మే , 1951 న అందజేయబడింది , కానీ , ఈ ఉత్తర్వుకు ఆధారంగా ఏ కారణాలు తెలుపబడలేదు. పైన పేర్కొన్న ఉత్తర్వు చట్టవిరుద్ధమైనదనియు అంతేకాకుండా (1) 10 , జూలై 1950 లో తనకిచ్చిన నిర్బంధానికి కారణాలు "అస్పష్టమైనవి , తప్పుడు మరియు ఊహాజనితమైనవి" మరియు (2) 17 , మే , 1951 తేదీ ఉత్తర్వుకు ఆధారములు తనకు అందజేయలేదనియు , వాదించుచూ తన విడుదలను కోరుతూ ఈ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనరును ఎందుకు విడుదల చేయరాదో కారణం చూపాలని , 12 నవంబర్ , 1951 లో పిటిషన్ ఏక పక్షముగా వినబడింది మరియు రూల్ నిసిని జారీ చేసింది మరియు అంతిమవిచారణ కోసం 23 వ నవంబర్ , 1951 కి వేయబడింది. ఇంతలో , 17వ నవంబర్ , 1951 నిర్బంధ ఉత్తర్వును ఉపసంహరించుకుంటూ, 18 నవంబర్ , 1951రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసింది మరియు అదే తేదీన సవరించబడిన చట్టంలోని సెక్షన్లు 3 మరియు 4 ల కింద , పిటిషనరు యొక్క నిర్బంధముకొరకు ఇంకొక ఉత్తర్వును అమృత్ సర్ జిల్లా మెజిస్ట్రేట్ జారీ చేసెను. ఏ ఆధారంగా అనబడు ఆకారణాలతోపాటు ఈ ఉత్తర్వు , పిటిషనర్ కు 19 , నవంబర్ , 1951 లో అందజేయబడింది.

అ తర్వాత , ఇంతకుముందే జారీ చేయబడిన, పిటిషనరుయొక్క హెబియస్ కార్పస్ పిటిషన్ ను విఫలం చేయబడినికి ఇది కేవలం ఒక పరికరం మాత్రమేనను కారణంపై , ఆఖరి ఉత్తర్వుయొక్క చెల్లుబాటును సవాలు చేస్తూ , 28 నవంబర్ , 1951 తేదీన , ఒక అనుబంధ పిటిషన్ ను పిటిషనరు దాఖలు చేసెను. మరియు , సవరణ చేయబడిన చట్టం , సెక్షన్ 11 కింద అవసరమైనట్లుగా సలహా సంఘముయొక్క అభిప్రాయము పొందకముందే 31 మార్చి 1952 వరకు నిర్బంధకాలపరిమితిని నిర్ణయించిందనియు, 17 వ తేదీ మే , 1951 గతంలోని ఉత్తర్వుయొక్క చట్ట బద్ధతను ఖండిస్తూ అదనపు ఆధారాన్ని ముందుకు తెచ్చేను. సలహాసంఘముయొక్క అభిప్రాయాన్ని పొందకముందే , సవరణ చట్టం , సెక్షన్ 3 కింద తొలి నిర్బంధ ఉత్తర్వు నిర్బంధ కాలాన్ని నిర్దిష్టంగా పేర్కొనుట , ఉత్తర్వును చెల్లనిదిగా చేయునని ఈ కోర్టు వెలిబుచ్చిన అభిప్రాయంపై ఈ గ్రౌండ్ స్పష్టంగా ఆధారపడింది.

కారణం చూపాలను రూల్ కి , ప్రతివాదుల తరపున , అండర్ సెక్రటరీ (హోమ్) ప్రభుత్వం తరపున, 18 తేదీ నవంబర్ 1951 తాజా నిర్బంధ ఉత్తర్వుకు దారి తీసిన పరిస్థితులను , వివరించారు.

సవరణ చట్టం సెక్షన్ 8 కింద ఏర్పాటైన సలహా సంఘంనకు పిటిషనరుయొక్క కేసు సూచించబడిమరియు పరిశీలించబడిందని పేర్కొన్న తదుపరి , పిటిషనరు యొక్క నిర్బంధమునకు చా లినంత కారణముందని, అఫిడవిట్లో ఈ క్రింది విధంగా కొనసాగారు:

1951 , ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం (సవరణ) ద్వారా సవరించబడిన ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం, 1950, సెక్షన్ 11 కింద ఉత్తర్వులు , ఆ చట్టంలోని సెక్షన్ 3 కింద ఉత్తర్వులరూపంలో , జారీ చేయబడాలని, నిర్బంధానికిగల కారణాలను పొందుపరచాలని మరియు చాలా కేసులలో అనుసరించబడలేదని, నిర్బంధాలను ప్రశ్నించవచ్చునని, ప్రభుత్వం సలహా ఇవ్వబడింది. అనేక మంది నిర్బంధితుల నిర్బంధమును , ఇతర సాంకేతిక తప్పిదాలు సమర్ధనీయము చేయదని కూడా ప్రభుత్వానికి సలహా ఇవ్వబడింది. ఈ కారణంగా , నిర్బంధితుల కేసులని సంబంధిత జిల్లా మేజిస్ట్రేటు సమీక్షించాల్సివుంటుందని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ ప్రకారంగా , కేసులను సమీక్షించాలని పంజాబ్ ప్రభుత్వం జిల్లా మెజిస్ట్రేటును సూచించింది మరియు తాజాగా వారి ఆలోచనలను వినియోగించుకోవాలని జిల్లా మెజిస్ట్రేటు , నిర్బంధితుని , నిర్బంధించాలనుకుంటే , ఒక వ్యక్తిని నిర్బందించడానికి, నిర్బందించే అధికారివద్ద నిర్బంధాన్ని సమర్ధించే హేతుబద్ధమైన ఆధారాలువుంటే , ప్రతికేసులోను స్పష్టంగా నివేదించాలి. పంజాబ్ ప్రభుత్వం కూడా కొన్ని కేసులను పునర్విచారించింది. ఆ ప్రకారంగా , పిటిషనరు కేసుతోపాటు అన్నీ కేసులు పునర్విచారించారు మరియు ఈ కేసులో రాష్ట్ర భద్రతకు విఘాతం కల్గునట్లు ప్రవర్తించకుండా నిరోధించే ఉద్దేశంలో మరియు పౌర భద్రతను నిర్వహించడానికి నిర్బంధితుని (డిటెన్యూ) నిర్బంధించుట అవసరమని జిల్లా మేజిస్ట్రేటు తృప్తి చెందాడు. "అమృత్ సర్ జిల్లా మెజిస్ట్రేటు ఉత్తర్వులకింద పిటిషనరు నిర్బంధించబడ్డాడని" పేర్కొనుచు ముగించారు.

అసలు మరియు అనుబంధ పిటిషనర్లు కాలక్రమంలో , 17 , డిశంబరు , 1951 లో విచారణకొరకు ఫజల్ అలీ మరియు వి.వి.యన్.బోస్ జె.జె. సమక్షానికి వచ్చినవి. పిటిషనర్ల పక్షాన పిటిషన్ నెం.334/1951 **(నరంజన్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్)** లో ఈ కోర్టుయొక్క నివేదించబడని తీర్పులోని కొన్ని పరిశీలనలపై ఆధారపడుట జరిగింది మరియు ఆ పరిశీలనల దృష్టిలో మరియు రాజ్యాంగము భాగాలు III లోని నిబంధనలు మరియు **బసంత్ చంద్రఘోష్ వర్సెస్ కైండ్ ఎంపరర్ (1945) ఎఫ్.సి.ఆర్.81** లోని తీర్పుపై ప్రతివాది ఆధారపడిన దృష్ట్యా , ఇకముందు మంచి చట్టంకాదు. ఈ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనం పరిశీలించాలని భావించిన న్యాయమూర్తులు, తదనుగుణంగా కేసు మా సమక్షానికి వచ్చింది.

17వ మే , 1951 తేదీ నిర్బంధ ఉత్తర్వుకు వ్యతిరేకంగా , అతని విజ్ఞాపనతోపాటు , పరిగణనకోసం సలహా సంఘం ముందుంచబడిందని , పిటిషనర్ నిర్బంధనికి తగిన కారణముందని , 30, మే , 1951 అభిప్రాయపడినట్లు ప్రతివాది అఫిడవిట్ లో చూడవచ్చును. నివేదిక ఆధారంగా, 31 మార్చి 1952వరకు పిటిషనర్ను నిర్బంధంలో వుంచాలని , ప్రభుత్వం నిర్ణయించిందని, కానీ సెక్షన్ 4 క్రింద సరిగా రూపొందించబడిన , నిర్బంధ ఉత్తర్వును "నిర్ధారించాలి" మరియు నిర్దిష్ట కాలానికి నిర్బంధం "కొనసాగించాలి , సవరించిన చట్టం , సెక్షన్ 3 కింద తొలి ఉత్తర్వు రూపంలో అపార్ధం చేసుకొని జారీ చేయబడింది , పిటిషనరుకు ఎటువంటి తాజా సమాచారం లేకుండా , మునుపటిలాగానే అవే కారణాలపై 17 , మే , 1951 ఉత్తర్వు జారీ చేయబడింది. సాంకేతిక , సాధారణమైన అవకాశాలున్న లోపాలు ఆధారంగా వాదనలను నివారించడానికి , సదరు ఉత్తర్వు సెక్షన్ 13 క్రింద ఉపసంహరించుకోబడింది. జిల్లా మేజిస్ట్రేటుముందు పునఃసమీక్షపై , 18 నవంబర్ 1951 లో సెక్షన్ 3 క్రింద తాజా నిర్బంధ ఉత్తర్వు జారీ చేసెను మరియు పిటిషనరు కాలం మొత్తం నిర్బంధాలలో ఉండగా ఎటువంటి తీవ్ర కారణాలు లేనప్పటికీ , ముందున్న అవే కారణాలపై లాంఛన ప్రాయమైన సమాచారం ఇవ్వబడింది.

(1945) ఎఫ్.సి.ఆర్. 81 లో నివేదించబడినతీర్పు , పైన పేర్కొన్న ఉత్తర్వుయొక్క చెల్లుబాటును బలపర్చు స్పష్టమైన ప్రమాణమని, పంజాబ్ అడ్వకేట్ జనరల్ వాదించారు. ముఖ్యంగా, ఇటువంటియే అయిన వాస్తవాలపై కోర్టు రెండు ప్రతిపాదనలను నిర్దేశించింది , వాటికి ప్రస్తుతం వర్తింపువుంది. (1) కేవలం లాంఛనప్రాయమైన కారణాలపై , గతంలోని నిర్బంధ ఉత్తర్వు లోపపూరితమైతే, ముందే కొనసాగుతున్న కారణాల ఆధారంగానే , సరియైన నిర్బంధ ఉత్తర్వు జారీకి ఏదీ ఆటంకముకాదు , ప్రత్యేకించి కోర్టుచే , కారణాలు సరిపోవునని పరీక్షింపబడని కేసులలో (2) ఏ సమయంలోనైనా, నిర్బంధితుని విడుదలను కోర్టు ఆదేశించుటకు ముందు , అతని నిర్బంధాన్ని ఆదేశిస్తూ ఇచ్చిన చెల్లదగిన ఉత్తర్వు సమర్పించబడుతుంది , ఇంతకుముందు , నిర్బంధానికి చెల్లదగిన కారణం లేదని మాత్రమే కోర్టు అతని విడుదలను ఆదేశించజాలదు. తదుపరి ఉత్తర్వు, గత నిర్బంధాన్ని చెల్లుబాటుచేస్తుందా అనేది ప్రశ్నకాదు చెల్లదగిన తదుపరి ఉత్తర్వు వుండగా పిటిషనరుయొక్క విడుదలను కోర్టు ఆదేశించగలదా అనేది మాత్రమే. కక్షిదారుల హక్కులను నిర్ధారించే సివిల్ న్యాయచర్యలకు దరఖాస్తుదారుని నిర్బంధము చట్టబద్ధమైనదా అను ప్రశ్నలో మాత్రమే సంబంధించు హెబియస్ కార్పస్ విచారణలకు సారూప్యతలేదని న్యాయమూర్తులు ఎత్తి చూపారు.

రెండవ ప్రతిపాదనయొక్క ఖచ్చితత్వాన్ని సవాలు చేయలేనని పిటిషనరు న్యాయవాది అంగీకరించాడు. కానీ భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చిన తర్వాత ఇకపై సమర్ధించబడదు కాబట్టి మొదటిదానికి మినహాయింపు తీసుకున్నాడు. నివారక నిర్బంధము విషయంలో (ప్రివెంటివ్ డిటెన్షన్) అనుసరించాల్సిన విధానము ఆర్టికల్ 22 నిర్దేశించునని మరియు సాంకేతిక లేదా అధికారిక లోపాల ఆధారంగా , న్యాయస్థానం విడుదల చేసే ఏకైక అవకాశం తప్పక ఉండాలి , చట్టం అవసరాలకు ఖచ్చితంగా ఆచరణవుందా అను విచారణకు పరిమితమనని నిర్ణయించిన అనేక నిర్ణయాలు. ఇది నిస్సందేహంగా నిజమే , **మఖన్ సింగ్ టార్సిక్కా వర్సెస్ ది స్టేట్ ఆఫ్ పంజాబ్ (పిటిషన్ నెం.308/1951)(1)** లో "ఒక వ్యక్తి తన వ్యక్తిగత స్వేచ్ఛ కోల్పోయేముందు చట్టం నిర్దేశించిన విధానాన్ని ఖచ్చితంగా అనుసరించాలని మరియు బాధితుని యొక్క ప్రతికూలతనుండి తప్పుకోరాదని" గమనించే అవకాశం కోర్టుకు కల్గింది. అయితే ఈ ప్రతిపాదన రాజ్యాంగము ప్రారంభానికిముందు నివారక నిర్బంధము (ప్రివెంటివ్ డిటెన్షన్) కేసులలో సమాన స్కితో వర్తింపబడుతుంది మరియు రాజ్యాంగం అభిప్రాయానికి సంబంధించి ఎలాంటి తేడాను చూపిస్తుందో కూడటంకష్టం. చట్టంలోని సెక్షన్ 35 యొక్క స్పష్టమైన నిబంధనల ద్వారా చాలా స్పష్టం చేయబడింది, నిర్బంధ ఉత్తర్వుని ఎప్పుడైనా ఉప్సంహరించుకోవచ్చు లేక సవరించవచ్చును మరియు అటువంటి ఉపసంహరణ, ఆదేవ్యక్తిపై, సెక్షన్ 3 కింద తాజా నిర్బంధ ఉత్తర్వును ఇవ్వడానికి ఎటువంటి నిషేధం లేదు అని నిబంధన చేయబడింది. ఒకసారి అంగీకరించిన తర్వాత హెబియస్ కార్పస్ ప్రొసీడింగులలో, తిరిగివచ్చిన సమయంలో నిర్బంధం చట్టబద్ధమైనదేనా లేదా అనేది కోర్టు పరిగణించాలి మరియు ప్రొసీడింగులు చేపట్టిన తేదీకి సంబంధంలో కాకుండా , అపనమ్మకంయొక్క ఆధారం లేకుండా , చెప్పడం కష్టం , చట్ట విరుద్ధమైనదిగా సవాలుచేయబడిన గతంలోని నిర్బంధ ఉత్తర్వును నిర్బంధించు అధికారులు అతిక్రమించలేరు మరియు లోపాలు లేని చట్టానికి అవసరమైనవి నిర్వర్తించబడిన, వీలైనచోట తాజా ఉత్తర్వు చేయవచ్చును.

నిరంజన్ సింగ్ కేసుకు సంబంధించి , పరిశీలన విషయానికి వచ్చినట్లయితే గతంలో ఇచ్చిన ఆదేశంయొక్క చెల్లుబాటును సవాలు చేస్తూ కోర్టులో పిటిషన్ దాఖలైతే , నిర్బంధానికి సంబంధించి తాజా ఉత్తర్వు చేయరాదనే ప్రభావానికి ఏదైనా సాధారణ ప్రతిపాదన చేస్తునట్లు మాకు అర్ధంకాలేదు. ఆ కేసులోని వాస్తవలనుండి న్యాయమూర్తులు ఊహించినట్లు , పిటిషనరుయొక్క నిర్బంధము ఇంకా అవసరమని సంతృప్తి చెందిన తర్వాత ఉత్తర్వు ఇచ్చినట్లు నమ్మకంగా చెప్పలేదు, కానీ 'ప్రస్తుత పిటిషన్ ను ఓడించడానికే" అన్నట్లు కన్పిస్తున్నది. అపనమ్మకం అనే ప్రశ్న లేవనెత్తితే ప్రతి ఒక్క కేసు పరిస్థితుల

సంబంధంలో ఖచ్చితంగా నిర్ణయించాలి , కానీ , ఒక కేసులోని పరిశీలనలను ఇతరకేసులకు ఉదాహరణగా పరిగణించబడవు.

మేము తదుపరి విచారణ కోసం కేసును వెనకకు పంపుటము. ఇదే ప్రశ్నను లేవనెత్తిన ఇతర పిటిషన్లను ఈ ఉత్తర్వు నియంత్రిస్తుంది.

అర్జీలను పంపినారు.

ప్రతివాదియొక్క ఏజెంటు: పి.ఏ.మెహతా